TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 49 | సోమవారం 13-10-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## ప్రశాంత్ కిశోర్‌పై కేసు

**పాట్నా:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే ఆరోపణపై జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్‌పై వైశాలి జిల్లాలోని రఘోపూర్ లో కేసు నమోదైంది. రఘోపూర్ ప్రాంతంలో ప్రశాంత్ కిషోర్ శనివారంనాడు ఎన్నికల ప్రచారం ప్రారంభించిన అనంతరం ఆయనపై స్థానిక సబ్-డివిజినల్ అధికారి ఈ ఫిర్యాదు నమోదు చేశారు. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌కు గట్టి పట్టున్న రఘోపూర్ నుంచి ప్రశాంత్ కిశోర్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రాహుల్ గాంధీ ఎలాగైతే అమేథీలో ఓడిపోయారో అలాగే తేజస్విని సొంత నియోజకవర్గంలోనే ఓడిస్తామని కిశోర్ తెలిపారు. 'మీ ఎమ్మెల్యే రెండు సార్లు ఉపముఖ్యమంత్రి అయ్యారు. మీ సమస్యలను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదు' అంటూ తన ఎన్నికల ప్రసంగంలో తేజస్విపై పీకే విమర్శలు గుప్పించారు. దీనికి ముందు పాట్నా నుంచి రఘోపూర్‌కు ప్రశాంత్ కిశోర్ బయలుదేరుతూ, తేజస్వి ఈసారి రెండు సీట్లలో పోటీ చేస్తారని తెలుస్తోందని, ఆయనకు అంత భయమైతే రెండు చోట్లా పోటీ చేయవచ్చున్నారు.

## కాంగ్రెస్‌కు 50 కంటే ఎక్కువ.. 70 కంటే తక్కువ సీట్లు..

పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకాలకు సంబంధించిన ఫార్ములాను ఎన్డీయే ఆదివారం నాడు ఖరారు చేసింది. బీజేపీ, జేడీయూ చెరో 101 సీట్లలో పోటీ చేయాలని నిర్ణయించాయి. దీంతో విపక్ష మహాకుటమి పరిస్థితి ఏమిటనేది ఆసక్తికరంగా మారింది. విపక్ష కూటమి వర్గాల సమాచారం ప్రకారం, అతి త్వరలోనే సీట్ షేరింగ్ ఫార్ములాను కూటమి ఖరారు చేయనుందని, ఈవారంలోనే అభ్యర్థుల ప్రకటనతోపాటు సంయుక్త మేనిఫెస్టోను కూడా విడుదల చేయనుందని తెలుస్తోంది. కాగా, సీట్ల పంపకాలకు సంబంధించి ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య మంతనాలు కొనసాగుతున్నాయి. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్ ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. ఈ క్రమంలో ఇరు పార్టీల అగ్రనేతలు సోమవారం నాడు మరోసారి సమావేశమవుతారని తెలుస్తోంది. బిహార్‌లోని కూటమి భాగస్వామ్య పార్టీలతో తమ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతున్నట్టు కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి జైరామ్ రమేష్ తెలిపారు.

## జేడీయూ,బీజేపీ చెరిసగం..

పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే



భాగస్వాముల మధ్య ఆదివారం నాడు సీట్ల షేరింగ్ ఫార్ములా ఖరారైంది. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధికారికంగా సామాజిక మాధ్యమంలో ఇందుకు సంబంధించిన వివరాలు ప్రకటించారు. బిహార్ అసెంబ్లీ సీట్ల మొత్తం సంఖ్య 243 కాగా.. భారతీయ జనతా పార్టీ, జనతా దళ్ యునైటెడ్ చెరో 101 సీట్లలో పోటీ చేయనున్నాయి. అలాగే భాగస్వామ్య పార్టీలైన లోక్‌జన్ శక్తి కు 29 సీట్లు కేటాయించారు. రాష్ట్రీయ లోక్ మోర్చాకు 6 సీట్లు, హిందుస్థాన్ అవామీ మోర్చాకు 6 సీట్లు కేటాయించారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఈ కేటాయింపులను స్వాగతించినట్టు కూటమి నేతలు వెల్లడించారు. తమ కూటమి బిహార్‌లో తిరిగి అధికారం చేపట్టగలదనే ధీమాను వ్యక్తం చేశారు. షెడ్యూల్ ప్రకారం, బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా నవంబర్ 6, 11 తేదీల్లో జరుగనున్నాయి. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.



# రిజర్వేషన్ల సాధనకు బీసీ జేఏసీ

## రాష్ట్రంలో ఏకమైన బీసీ సంఘాలు జేఏసీ చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య

### - వర్కింగ్ చైర్మన్‌గా జాజుల శ్రీనివాస్ గౌడ్ - 18న రాష్ట్ర బంద్‌కు పిలుపు

**హైదరాబాద్/ఖైరతాబాద్, అక్టోబరు 12:** రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలు ఏకమయ్యాయి. బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు 'బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ (బీసీ జేఏసీ) ఆవిర్భవించింది. ఆదివారమిక్కడి ఓ హోటల్‌లో జరిగిన సమావేశంలో బీసీ-జేఏసీని ఏర్పాటు చేశారు. జేఏసీ చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్‌గా జాజుల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్‌గా వీజీఆర్ నారగోని, కో చైర్మన్లుగా రాజారాంయాదవ్, దాసు సురేష్, సమన్వయకర్తగా గుజ్జ కృష్ణను ఎన్నుకున్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఈ నెల 13న జాతీయ రహదారుల దిగ్బంధానికి పిలుపునివ్వగా.. ఆర్.కృష్ణయ్య ఈ నెల 14న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ రెండు కార్యక్రమాలను వాయిదా వేసి, 18న రాష్ట్ర బంద్‌ను చేపట్టాలని నిర్ణయించారు. కృష్ణయ్య మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లపై స్టే విధించడం ద్వారా రాష్ట్రంలోని బీసీలకు హైకోర్టు అన్యాయం చేసిందన్నారు. ఈ అన్యాయాన్ని నిరసిస్తూ బీసీలంతా రాజకీయ పార్టీలకతీతంగా ఏకమై పోరాడితేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివస్తాయని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని భవిష్యత్తులో చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు సాధించేదాకా కొనసాగించాలని పిలుపునిచ్చారు.

ఈ నెల 18న జరిగే బంద్‌లో బీసీలు పార్టీలకతీతంగా పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. జాజుల శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీల నోటికాడ ముద్దను పిడికెడు మంది కూడా లేని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ వ్యతిరేకులకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సెగ పెట్టడానికి బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. అందుకే రాష్ట్రంలోని ప్రధాన బీసీ సంఘాలు, వ్యక్తులు, శక్తులను సమన్వయం చేసుకుని బీసీ జేఏసీగా ఏర్పడినట్లు తెలిపారు. రెడ్లను రాజకీయ శత్రువులుగా ప్రకటిస్తున్నట్లు చెప్పారు. బంద్ ఫర్ జస్టిస్ పేరిట ఈ నెల 18న జరిగే రాష్ట్ర బంద్‌తో బీసీల బలాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చూపుతామన్నారు.

## నేను ఎవరిపై ఫిర్యాదు చేయలేదు

### మంత్రి సీతక్క



తొవ్వ ,ప్రతినిధి అక్టోబర్ 12: మేడారం ఆలయ అభివృద్ధి పనుల విషయంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు తాను ఎవరి మీదా ఫిర్యాదు చేయలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. 'సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి విషయంలో ఇద్దరు మంత్రుల మధ్య విభేదాలు అంటూ మీడియాలో వార్తలు వచ్చాయి.. మీడియాలో వచ్చిన వార్తలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లా. వీలైనంత త్వరగా వివాదానికి ఫుల్ స్టాప్ పడేలా చూడాలని పీసీసీ చీఫ్ ను కోరాను' అని మంత్రి సీతక్క తెలిపారు. ఆదివారం మేడారం పనుల పురోగతి పై ఆదివాసీ వీర వనితలు సమ్మక్క, సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల చుట్టూ ఏ చిన్న పాటి వివాదం ఉండకూడదన్న ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యేగా, మంత్రిగా పీసీసీ చీఫ్ దృష్టికి మీడియాలో వచ్చిన వార్తలను తీసుకెళ్లానని మంత్రి వివరణ ఇచ్చారు. 'ఆలయ అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యమైనవి. వాటి చుట్టూ ఎలాంటి అపార్థాలు లేకుండా, పనులు సజావుగా పూర్తి కావాలి. సున్నితమైన అంశం కావడంతో, వీలైనంత త్వరగా అపార్థాలు తొలగిపోయి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగేలా చూడమని కోరాను. అంతే తప్ప నేను ఎవరి మీద పీసీసీ చీఫ్ కు ఫిర్యాదు చేయలేదు' అని సీతక్క అన్నారు.మేడారం ఆలయం అభివృద్ధి మన అందరి బాధ్యతని చెప్పిన మంత్రి.. పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తున్నామని వివరించారు.

## జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా దీపక్‌రెడ్డి

**పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో నిర్ణయం**

**పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోదముద్ర!**

**ఏ క్షణమైనా ప్రకటన వెలువడే అవకాశం**



**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా దీపక్‌రెడ్డి పేరును పార్టీ జాతీయ నాయకత్వం ఎంపిక చేసినట్టు సమాచారం. ఆదివారం ఢిల్లీలో జరిగిన బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోగా, పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోద ముద్ర వేసినట్టు తెలిసింది. జూబ్లీహిల్స్‌లో పోటీ కోసం దీపక్‌రెడ్డి, కీర్తిరెడ్డి, పద్మ పేర్లతో కూడిన జాబితాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు శనివారమే పార్టీ జాతీయ నాయకత్వానికి అందించారు. ఆదివారం జరిగిన కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో దీనిపై చర్చించారు. నియోజకవర్గంలో లక్ష మంది ముస్లిం ఓటర్లు ఉన్న నేపథ్యంలో.. బీజేపీ నుంచి ఎవరిని పోటీపెడితే బాగుంటుందన్న దానిపై కసరత్తు చేసినట్టు తెలిసింది. హైదరాబాద్ లోక్‌సభ స్థానంలో పోటీచేసిన మాధవీలత అభ్యర్థిత్వం అంశం కూడా ప్రస్తావనకు వచ్చినట్టు సమాచారం. తర్వాత ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఆదివారం జరిగిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశం జరిగింది. ఇందులోనూ దీపక్‌రెడ్డి వైపే మొగ్గుచూపినట్టు తెలిసింది.

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు కాంగ్రెస్

**స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలుకు యోచన**

**నేడు ఢిల్లీకి టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్**

**అభిషేక్ సింఘ్వీతో భేటీ అయ్యే అవకాశం**

**హైదరాబాద్/న్యూఢిల్లీ, అక్టోబరు 12:** స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన జీవో 9పై తెలంగాణ హైకోర్టు విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వంతోపాటు పార్టీ పరంగా కాంగ్రెస్ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సుప్రీంకోర్టులో టీపీసీసీ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు సమాచారం. ఇటీవల అస్వస్థతకు గురైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు



టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సోమవారం ఢిల్లీ వెళుతున్నారు. ఖర్గేను పరామర్శించిన అనంతరం.. పార్టీ పరంగా పిటిషన్ దాఖలు చేసే అంశంపై చర్చించేందుకు ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మనుసింఘ్వీని మహేశ్‌కుమార్‌గౌడ్ కలవనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇక ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సోమవారం పిటిషన్ దాఖలు చేయనుంది. ఇందుకోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే సింఘ్వీ సహా ఇతర న్యాయవాదులతో చర్చించారు.

## ఎస్సారెస్పీ ఫేజ్ 2కు దామోదర్‌రెడ్డి పేరు

**24 గంటల్లో జీవో విడుదల చేస్తాం**

**ఆర్డీఆర్‌కు ఇచ్చే ఘనమైన నివాళి ఇదే**

**దామన్న వల్లే నల్లగొండకు గోదావరి జలాలు**

**ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది**

**దామోదర్‌రెడ్డి సంతాప సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**తుంగతుర్తి, అక్టోబరు 12:** శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) ఫేజ్-2కు దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి (ఆర్డీఆర్) పేరు పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇదే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఆదివారం దామోదర్‌రెడ్డి దశదిన కర్మ సందర్భంగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో జరిగిన సంతాపసభకు సీఎం రేవంత్ హాజరై మాట్లాడారు. తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంతాలు నీటి సౌకర్యం లేక ఎడారిగా మారే ప్రమాదం ఉందని, ప్రజలకు నివాసయోగ్యం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదిక ఇచ్చిందని, దీంతో దామోదర్‌రెడ్డి ఈ ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకువచ్చి సస్యశ్యామలం చేయాలన్న ఆలోచన చేశారని తెలిపారు. ఫ్లోరైడ్ భూతాన్ని తరమడంలో దామోదర్‌రెడ్డి ఎంతో కృషి చేశారని, శ్రీరాంసాగర్ జలాలను కరీంనగర్, వరంగల్‌తోపాటు నల్లగొండ (ప్రస్తుత సూర్యాపేట) జిల్లాకు ఇవ్వాలంటూ పోరా డారని గుర్తు చేశారు. నల్లగొండలో గోదావరి జలాలు ప్రవహిస్తున్నాయంటే అది దామన్న వల్లేనన్నారు. చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడు దామోదర్‌రెడ్డి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎస్సారెస్పీ ఫేజ్-2కు శంకుస్థాపన చేయించారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అనంతరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆయన క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్న దామోదర్‌రెడ్డి వైఎస్సార్‌పై ఒత్తిడి తెచ్చి.. కాల్వల నిర్మాణం పూర్తిచేయించారని పేర్కొన్నారు. గోదావరి జలాల కోసం ఇంతగా పోరాడిన దామోదర్‌రెడ్డి పేరును ఆ ప్రాజెక్టుకు పెడుతూ 'ఆర్డీఆర్ ఎస్సారెస్పీ ఫేజ్-2'గా నామకరణం చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ఇందుకు సంబంధించి 24 గంటల్లో జీవో విడుదల చేస్తామన్నారు. దామోదర్‌రెడ్డి కుటుంబానికి 'గాంధీ' కుటుంబం అండగా ఉంటుందని, ఆర్డీఆర్ మృతి పట్ల సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే ఈ విషయం చెప్పారని తెలిపారు. దామోదర్‌రెడ్డి కుమారుడు సర్వోత్తమ్‌రెడ్డికి రాజకీయంగా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## వివేక్ వర్సస్ అడ్లూరి

**ముగిసిన వివాదం మళ్లీ తెరపైకి!**

**నాపై కావాలనే మంత్రి అడ్లూరి విమర్శలు ఆయన్ను రాజకీయాల్లో ప్రోత్సహించింది కాకానే**

**అడ్లూరితో నాకు విభేదాల్లేవు: మంత్రి వివేక్ వివేక్**

**పార్టీ నేతల సమక్షంలో మాట్లాడాల్సింది ఆయన కుమారుడిని గెలిపించింది మేం కాదా?**

**ఇక అధిష్ఠానమే చూసుకుంటుంది: అడ్లూరి**



**నిజామాబాద్/జగిత్యాల, అక్టోబరు 12:** మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వివేక్ వెంకటస్వామి మధ్య సమసిపోయిందనుకున్న వివాదం మళ్లీ రాజుకుంది. జూబ్లీహిల్స్‌లో ప్రెస్‌మీట్ సందర్భంగా చోటుచేసుకున్న ఘటనపై అడ్లూరి చేసిన వ్యాఖ్యలను వివేక్ తాజాగా మరోసారి ప్రస్తావించడమే ఇందుకు కారణమైంది. ఆదివారం నిజామాబాద్‌లో నిర్వహించిన మాలల ఐక్య సదస్సుకు మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మార్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని, అయినా ఉద్దేశపూర్వకంగానే తనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. తాను మాలల కోసం పోరాటం చేస్తుంటే.. కొందరు కావాలనే కుట్రలు చేస్తూ సోషల్ మీడియా వేదికగా తనను అవమానించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మంత్రిగా తన పని తాను చేసుకుపోతున్నానని, మంత్రి అడ్లూరి విషయంలో అనవసరంగా తన పేరును ప్రచారం చేశారని వాపోయారు. తనది మాల జాతి అంటూ మంత్రి అడ్లూరి విమర్శిస్తున్నారని, కానీ.. ఆయనను రాజకీయంగా ప్రోత్సహించింది తన తండ్రి వెంకటస్వామి (కాకా) అనే విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడుతున్నామని, తాను ఇన్‌చార్జి అయ్యాక అక్కడ కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందని వ్యాఖ్యానించారు. కాగా, మంత్రి వివేక్ వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వెంటనే స్పందించారు. ముగిసిన వివాదాన్ని వివేక్ మళ్లీ తెరపైకి తెచ్చారని, ఈ అంశాన్ని ఇక అధిష్ఠానం చూసుకుంటుందని అన్నారు. ఆదివారం రాత్రి జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఆయన మీడియాతో మాట్లాడారు. మాలలను గౌరవించిందెవరో అందరికీ తెలుసునని, ఎవరు ఎవరిని అవమానిస్తున్నారో చర్చకు సిద్ధమని చెప్పారు. మంత్రి వివేక్ కుమారుడిని ఎంపీగా గెలిపించింది తాము కాదా? అని ప్రశ్నించారు. గతంలో వివేక్ తండ్రి అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ ఇచ్చారనడాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. "ఏదైనా మన పార్టీ నేతల సమక్షంలో అంతర్గతంగా మాట్లాడితే బాగుండేది" అని వ్యాఖ్యానించారు.

# నా శాఖలో అయన జోక్యం ఏంటి..?

**ముదురుతున్న కొండా వర్సెస్ పొంగులేటి**

**పొంగులేటి పై మహిళా మంత్రులు పీసీసీ కి పిర్యాదు ...**

**ఫిర్యాదుపై స్పందించిన పీసీసీ చీఫ్ .... మా ఇంటి సమస్యలు మేమే పరిష్కరించుకుంటాం**

**తొవ్వ ,హన్మకొండ ,అక్టోబర్ 12:**
ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రుల మధ్య నెలకొన్న పంచాయితీ తాజాగా కీలక మలుపు తిరిగింది. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవహారశైలిపై ఇప్పటికే కొండా మురళి ఏఐసీసీ నేతలకు పిర్యాదు చేసిన దరిమిలా ప్రస్తుతం ఇదే వ్యవహారం పై పీసీసీకి మహిళా మంత్రులు ఫిర్యాదు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ.. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై పీసీసీ చీఫ్ ఆదివారం నాడు స్పందించారు. మంత్రి పొంగులేటిపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తమ ఇంటి సమస్యలను తామే పరిష్కరించుకుంటామని స్పష్టం చేశారు మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఎమ్మెల్యేలు కొండా సురేఖ, సీతక్క రేవంత్ రెడ్డి కేబినెట్‌లో కీలక శాఖల మంత్రులుగా ఉన్నారు. అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సైతం అదే కేబినెట్‌లో అత్యంత కీలక శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు.అయితే, తాజాగా మేడారం జాతరకు సంబంధించి పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఆయా పనుల టెండర్ల విషయంలో మంత్రుల మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఈ టెండర్లలో అధిక శాతం పనుల టెండర్లను పొంగులేటి తన వర్గానికి ఇప్పించుకున్నట్లు తెలుస్తోంది. అయితే, తాజాగా మేడారం జాతరకు సంబంధించి పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఆయా పనుల టెండర్ల విషయంలో మంత్రుల మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఈ టెండర్లలో అధిక శాతం పనుల టెండర్లను పొంగులేటి తన వర్గానికి ఇప్పించుకున్నట్లు



తెలుస్తోంది.అదీకాక ఇప్పటికే మంత్రి కొండా సురేఖ దంపతులకు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురి ఎమ్మెల్యేలకు మధ్య దూరం భారీగా పెరిగింది. అలాంటి వేళ.. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రితో సైతం విభేదాలు రావడంతో.. ఈ పంచాయితీ కాస్తా ఢిల్లీకి చేరింది బహిరంగా కొండా ఇప్పటికే పొంగులేటిపై విమర్శలు చేయడం. ఇప్పటి వరకు పొంగులేటితో కొండా సురేఖకు మాత్రమే విభేదాలు ఉన్నాయనుకుంటే.. తాజాగా ఆ జాబితాలో సీతక్క సైతం చేరడం గమనార్హం. ఈ నేపథ్యంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పై విధంగా స్పందించారు. అయితే, తానెవ్వరి మీదా ఫిర్యాదు చేయలేందటూ మంత్రి సీతక్క ట్విట్ ఇచ్చారు. ఆదివారం మేడారం పనుల పురోగతిని పరిశీలించారు ,కొండా కుటుంబాన్ని ఒంటరి చేయడానికి పొంగులేటి మాస్టర్ ప్లాన్ అంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# అర్ధరాత్రి ఆ అమ్మాయి బయటకు ఎలావెళ్ళింది

**ప్రయివేట్ కళాశాలల పై ముఖ్యమంత్రి మమతా సీరియస్**

**పనికిరాని కామెంట్స్‌కి స్పందించాను ప్రతిపక్షాలపై హాట్ కామెంట్స్**

**తొవ్వ డెస్క్ , అక్టోబర్ 12:**
దుర్గాపూర్‌లోని మెడికల్ కాలేజీ విద్యార్థిని సామూహిక హత్యాచారం ఘటన సంచలనం సృష్టించడంతో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తొలిసారి స్పందించారు. ప్రైవేటు మెడికల్ కాలేజీలో ఈ ఘటన సంభవించినందున తన ప్రభుత్వాన్ని నిదించడం సరికాదని ఆదివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆమె చెప్పారు. కాలేజీ అధికారులు ఆమె భద్రతకు పూచీకత్తు వహించాల్సి ఉంటుందని, రాత్రి వేళ్లలో కాలేజీ బయటకు వెళ్లడానికి అమ్మాయిలను అనుమతించరాదని చెప్పారు.

**అసలేం జరిగింది?**

కోల్‌కతాకు 170 కిలోమీటర్ల దూరంలోని షోభాపూర్‌లోని ఒక ప్రైవేటు కాలేజీ ఆవరణలో శుక్రవారం రాత్రి ఈ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన ఎంబీఎబీఎస్ రెండో సంవత్సరం విద్యార్థిని (23) ఒక ఫ్రెండ్‌తో డిన్నర్ చేసి కాలేజీకి తిరిగి వస్తుండగా ఆమెపై దాడి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ముక్కురు వ్యక్తులు ఆమె ఫోనును లాక్కుని, సమీపంలోని వుడెడ్ ఏరియాకు లాక్కెళ్లి అత్యాచారం జరిపారు. అనంతరం ఆమె ఫోను తిరిగి ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశారు.

**ముగ్గురి అరెస్టు**

కాగా, ఈ కేసుకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసారు. మరో ఇద్దరు నిందితుల కోసం నిందితులను ప్రశ్నిస్తున్నామని, ఇది చాలా సెన్సిటివ్ కేసు అని అధికారులు తెలిపారు. సాక్ష్యాల సమీకరణకు ఘటనా స్థలికి ఫోరెన్సిక్ టీమ్ వెళ్లిందని, అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా సమీక్షించనున్నామని దుర్గాపూర్ కమిషనరేట్ డీసీ (ఈస్ట్) అభిషేక్ గుప్తా



తెలిపారు. ఈ ఘటనపై బీజేపీ నేత సువేందు అధికారి మమతా బెనర్జీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మమత ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శించారు. బాధితురాలి తండ్రిని కూడా ఆయన కలిసి న్యాయం కోరుతూ జరిపే పోరాటానికి బాసటగా ఉంటామని చెప్పారు. బాధితురాలి పరిస్థితి కాగా, బాధితురాలు బెడ్‌రెస్ట్ తీసుకుంటూ నడవలేని పరిస్థితిలో ఉందని ఆమె తండ్రి తెలిపారు. ఆమె భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒడిశాకు తిరిగి వెళ్లేందుకు అనుమతించాలని కోరారు. ముఖ్య మంత్రి, డీజీ, ఎస్పీ, కలెక్టర్ తమకు సాయం చేస్తున్నారని, అయితే ఇక్కడ ఆమె భద్రతకు ప్రమాదం ఉందనే కారణంగా ఆమెను ఒడిశా తీసుకువెళ్లాలని కోరామని చెప్పారు. మరోవైపు పోలీసు విచారణ జరుగుతోంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు భరోసా ఇస్తున్నారు.

# ఇక ఇంటర్నెట్ లేకపోయినా ఆన్లైన్ పే చేయవచ్చు...

**వినియోగదారుల కోసం నూతన ఏర్పాట్లు**




**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 12:**
చేతిలో సొమ్ములేకపోయినా.. జేబులో పర్సులేకపోయినా దర్జాగా మార్కెట్లోకి వెళ్లి నచ్చిన వస్తువులు కొనుగోలు చేసి చెల్లింపులు చేయడం చూస్తున్నాం. అయితే, ఇందుకోసం పర్సులేకపోయినా ఫర్లేదు కాని, ఫోన్ మాత్రం ఉండాల్సిందే. అంతేకాదు, ఫోన్లో ఇంటర్నెట్ కూడా ఉండాలి. అప్పుడే మన ట్రాన్సాక్షన్ సక్సెస్ అవుతుంది. లేదంటే, నో ఇంటర్నెట్ అని చూపించి మిన్నకుంటుంది సదరు యాప్. అయితే, ఇప్పుడిక ఇంటర్నెట్ చెల్లింపులకు సైతం కాలం తీరిపోతోంది. మీ ఫోన్లో ఇంటర్నెట్ లేకపోయినా దర్జాగా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి నచ్చిన వస్తువులు కొనుక్కొని పేమెంట్ చేయొచ్చు. దీని కోసం భారత రిజర్వ్ బ్యాంక్ ఒక అద్భుతమైన సిస్టమ్ తీసుకొచ్చింది. భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక ముందడుగుగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారుల కోసం ఇంటర్నెట్ లేదా టెలికాం కనెక్టివిటీ లేకుండా లావాదేవీలు చేయడానికి వీలుగా ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయిని ఆవిష్కరించింది. ఈ సరికొత్త ఫీచర్ కేవలం ఒక ట్యాప్‌తో లేదా **QR**తో చెల్లింపులు చేయడానికి అనుమతిస్తుంది. ఈ డిజిటల్ డబ్బు.. భౌతిక నగదు వలె సజావుగా పని చేస్తుంది.దీనికి వలె కాకుండా నియర్-ఫీల్డ్ కమ్యూనికేషన్ లేదా ఇతర సురక్షిత సామీప్య సాంకేతికతలను ఉపయోగించి రెండు డిజిటల్ వాలెట్ల మధ్య నేరుగా ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయి లావాదేవీలు జరుగుతాయి. వినియోగదారులు వారి ఫోన్ లేదా పరికరాన్ని రిసీవర్లకు నొక్కిన వెంటనే నెట్‌వర్క్ లేకపోయినా ఒక వాలెట్ నుంచి మరొక వాలెట్‌కు సొమ్ము బదిలీ అవుతుంది. దీనికి కేంద్ర బ్యాంకు ద్వారా నేరుగా మద్దతు ఇవ్వబడుతుంది. ప్రతి లావాదేవీ డిజిటల్ రూపాయి విలువలలో పూర్తి చేయబడుతుంది. ముంబైలో ముగిసిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో ఈ సరికొత్త వ్యవస్థను ప్రారంభించారు. ఇది సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ప్రయాణంలో ఒక కీలక మైలురాయిని సూచిస్తోంది. దీంతో **CBDC** ఆఫ్‌లైన్ వెర్షన్‌ను అమలు చేసిన ప్రపంచంలోని తొలితరం దేశాలలో ఒకటిగా భారత్ నిలుస్తోంది.

# మెదక్ జిల్లాలో దారుణం

**కూలీ పని ఇప్పిస్తామని చెప్పి నమ్మించి మహిళా పై బలాత్కారం**

**విచక్షణారహితంగా కొట్టి, వివస్త్రను చేసి స్తంభానికి కట్టేసి వెళ్లిపోయినా దుండగులు**

**ఆసుపత్రికి తరలిస్తుండగా మహిళ మృతి**



**తొవ్వ,ప్రతినిధి,అక్టోబర్ 12:**
మెదక్ జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. సభ్య సమాజం తలదించుకునే పనికి ఒడికట్టారు కొందరు దుర్మార్గులు. కూలి పని ఇప్పిస్తామని తీసుకెళ్లి మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. చివరికి ఆమె ప్రాణాలు కోల్పోయేందుకు కారణం అయ్యారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది.వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా జానకంపల్లి పంచాయతీ సమీపంలోని ఒక తండా నుంచి కూలీ పని కోసం సదరు మహిళ మెదక్ జిల్లా కేంద్రానికి వచ్చింది. కూలీ పని ఉందని నమ్మించిన దుండగులు.. కోల్చారం మండలం అప్పాజిపల్లి శివారు ఏడుపాయల రోడ్డు వద్ద ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లారు. ఆమెపై అత్యాచారం చేసి, విచక్షణారహితంగా కొట్టి, వివస్త్రను చేసి స్తంభానికి కట్టేసి వెళ్లిపోయారు. రాత్రంతా నగ్నంగా స్తంభానికి కట్టి ఉన్న మహిళను గుర్తించిన స్థానికులు.. పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మహిళను మెదక్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి చాలా విషమంగా ఉందని హైదరాబాద్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో అక్కడి నుంచి హైదరాబాద్ తరలిస్తుండగా పరిస్థితి విషమించి మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయింది. మహిళ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పాకిస్తాన్ సైనికులను 58 మందిని లేపేశాం

**తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ వెల్లడి**



**తొవ్వ ,డేస్ ,అక్టోబర్ 12:**
సరిహద్దు ఘర్షణలో తాము 58 మంది పాకిస్థానీ సైనికులను మట్టుబెట్టామని, పొరుగు దేశానికి చెందిన 25 ఆర్మీ పోస్ట్‌లను స్వాధీనం చేసుకున్నామని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ వెల్లడించారు. అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ దేశాల సరిహద్దు ప్రాంతాల్లో ఇరు దేశాల బలగాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటు చేసుకున్నాయి.పాకిస్థాన్ పదే పదే సరిహద్దు ప్రాంతంలో ఉల్లంఘనలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ చర్యలకు దిగినట్టు అఫ్గానిస్థాన్ పేర్కొంది. పాక్ తమ దేశ రాజధాని కాబూల్‌లోని ఓ మార్కెట్‌పై బాంబు దాడులకు పాల్పడిందని అఫ్గాన్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో పాక్ సైనికులను లక్ష్యంగా చేసుకుని అఫ్గాన్ ప్రతీకార దాడులకు పాల్పడినట్టు సమాచారం. తమ దాడుల్లో 58 మంది పాక్ సైనికులు హతమయ్యారని, 30 మంది గాయపడ్డారని అఫ్గాన్ ప్రభుత్వం ప్రకటించింది కాగా, అఫ్గాన్ విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తాఖీ భారత పర్యటనలో ఉన్న సమయంలో పాకిస్థాన్ దాడులకు దిగింది అఫ్గానిస్థాన్‌లోని తెహ్రిక్ ఇ తాలిబన్ చీఫ్ నూర్ వాలి మొహ్సూద్ స్థావరంపై పాకిస్థాన్ యుద్ధ విమానాలతో దాడి చేసినట్టు వార్తలు బయటకు వచ్చాయి. అయితే ఈ దాడుల గురించి పాకిస్థాన్ యంత్రాంగం ఎటువంటి ప్రకటనా చేయలేద తెలిపారు.

# ఎల్బీనగర్లో ఘోర రోడ్డు ప్రమాదం

**తొవ్వ 12 అక్టోబర్,ఎల్బీనగర్ ప్రతినిధి**
వివరాల్లోకి వెళితే ఎల్బీనగర్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ప్రమాదంలో కారు నుజ్జు నుజ్జు అయ్యింది.బీఎన్ రెడ్డి నగర్ సమీపంలోని గుర్రంగూడలో ఘటన. మద్యం మత్తులో అతివేగంగా వచ్చి బైక్ ను ఢీకొట్టిన థార్ వెహికల్ డ్రైవర్. డివైడర్ దాటి మరో కారును ఢీకొట్టి పల్టీలు కొట్టిన థార్.ఈ ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.



## బిసిరిజర్వేషన్లు... స్థానిక సంస్థల్లో కాదు

# చట్టసభల్లో కావాలి !

దేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 ఏండ్లు కావస్తున్నపటికీ మెజార్టీ సమాజమైన బి.సి లకు రాజకీయ రంగంలో, పాలనలో వాటా లేకపోవడం దుర్మార్గం. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బి.సి వాటా కోసం గత 70 ఏండ్లుగా బి.సి నాయకులు, బి.సి సమాజం పోరాటం చేస్తూనే ఉన్నారు. కాకా కలేల్కర్ కమీషన్ మొదలుకొని , ఉదయపూర్ డిక్లరేషన, ప్రతి పార్లమెంటుకు రెండు బీసీ ఎమ్మెల్యేలకు సీట్లు,కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు వరకు ఎన్నో పోరాటాలు చేశారు. కానీ ఏదీ అమలు చేయలేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం .కుల జనగణన చేయాలని, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని, చట్టసభల్లో వాటా కోసం నిరహార దీక్షలు, పాదయాత్రలు చేసిన ఆధిపత్య పాలకుల్లో చలనం లేదు.

మండల్ కమీషన్ అమలుకు వ్యతిరేకంగా కోర్టుల్లో కేసులు వేసిన ఆధిపత్య వర్గాల వారు తెలంగాణ రాష్ట్రం బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా కూడా కేసులు వేసి అడ్డుకుంటున్నారు. ఆధిపత్య వర్గాల వారికి మేలు చేసే ఈడబ్ల్యూఎస్ లాంటి చట్టాలను రాత్రికి రాత్రే తీసుకొచ్చే ఆధిపత్య పాలకవర్గాలు బి.సి రిజర్వేషన్ల కోసం మాత్రం చట్టం చేయడం లేదు. బి.సి ల ఓట్లతో గద్దెనెక్కుతున్న పాలకులు బి.సి లకు వాటా ఇవ్వడానికి మాత్రం అడ్డుకాలు వేస్తున్నారు. పాలకులకు తోడు న్యాయ వ్యవస్థలో ఉన్న ఉన్నత న్యాయమూర్తులు కూడా కుంటి సాకులు చెపుతూ బి.సి లకు వ్యతిరేకంగా తీర్పులు ఇస్తున్నారు. పాలకులు ఆధిపత్య వర్గాల వారే, న్యాయమూర్తులు ఆధిపత్య వర్గాల వారే కావడం వల్ల బి.సి లకు వ్యతిరేకంగా తీర్పులు ఇస్తున్నారు. కాకా కలేల్కర్ నుండి కామారెడ్డి వరకు బి.సి లకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయనే విషయాన్ని బి.సి సమాజం గుర్తించాల్సిన అవసరముంది.

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బి.సి ఉద్యమ సమాజం ఎలాంటి వ్యూహాలు రచించి ముందుకు సాగాలో చర్చించడం , ఉద్యమకారులు, విద్యార్థులు, మహిళలు, మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, పార్టీలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు హాజరై వారి విలువైన సూచనలు తెలుపాలని విజ్ఞప్తి.ఆనాడు మండల్ కమీషన్ అమలుకు మద్దతుగా నిరాహార దీక్ష చేసిన మాన్యశ్రీ కాన్షిరామ్ లాగా నేటి బి.సి రిజర్వేషన్లకు మద్దతుగా **SC, ST** లు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి. లిఎవ్వరికి కావాలి బీసీల ఓట్లు..నిజానిజాలు తెలుసుకోండి... ప్రజా ప్రభుత్వంలో ఒకే వర్గానికి చెందినవారు ఎక్కువ పదులు తీసుకున్నప్పటికీ యొక్క బీసీ నాయకుడు కానీ బీసీ సంఘాల నాయకులు ప్రజలు ఇలాంటి కేసులు గాని కంప్లైంట్ గాని చేయకుండా ఉండడమే ఈనాడు బీసీ రిజర్వేషన్లకు ఎదురు దెబ్బ తగిలింది. రెడ్డి జాగృతి లాగా మనం కూడా అడ్డుకోవడానికి కారణమై ఉండొచ్చు ఆ రోజే జనాభా ప్రాతిపదికన ఇవ్వాలి అని కాంగ్రెస్ లో ఉన్న బీసీ నాయకులు కొట్లాడితే ఇంత మంది ఒక వర్గానికి చెందిన వారికి పదవులు వచ్చేనా ఒకసారి ఆధిపత్య కులాలు రెడ్డి జాగృతి నాయకులు ఆలోచించుకోవాలి. ప్రజా పాలన పేరుతో మరియు సామాజిక న్యాయమే ధ్యేయంగా అని చెప్పుకుంటున్న నాయకులు ఒక వర్గానికి ఇన్ని పదవులు ఎలా ఇచ్చారు కిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను ఎలా అడ్డుకున్నారు ఈ సమాజానికి తెలియపరచాలి.– ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి– **TSPSC** చైర్మన్‌గా మహేందర్ రెడ్డి– ప్రభుత్వ సలహాదారుగా వేం నరేందర్ రెడ్డి– ఎమ్మెల్సీ గా కోదండరాం రెడ్డి మంత్రులుగా – ఉత్తమ్ కుమార్ రెడ్డి – కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి – పొంగులేటి శ్రీనివాస రెడ్డి, –సీఎం సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, సీఎం ఓఎస్డి అజిత్ రెడ్డి – సిపిఆర్ఓ అయోధ్య రెడ్డి– ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి– అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి– అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి– హైద్రాబాద్ సిపి శ్రీనివాస్ రెడ్డి– సీఎం పర్సనల్ పిఏ జైపాల్ రెడ్డి– సీఎం సిఎస్ఓ చక్రవర్తి రెడ్డ – మీడియా అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి ప్రణాళిక బోర్డ్ వైస్ చైర్మన్ గా చిన్నారెడ్డి టి సాట్ సీఈవో గా బొందనపల్లి వేణుగోపాల్ రెడ్డి ప్రెస్ అకాడమీ చైర్మన్ – శ్రీనివాస్ రెడ్డి, టూరిజం డిపార్ట్మెంట్ కార్పొరేషన్ – పటేల్ రమేష్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ – శివ సేన రెడ్డి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ – అన్వేష్ రెడ్డి – పీజీ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ – జంగా రాఘవరెడ్డి –టీజీ కోఆరేటివ్ యూనియన్ – మానల మోహన్ రెడ్డి టీజీ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ – చల్లా నరసింహ రెడ్డి టీజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ – గుర్నాథ్ రెడ్డి– టీజీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ – మల్ రెడ్డి రాంరెడ్డి టీజీ స్టేట్ ట్రేడ్ ప్రపోషన్ కార్పొరేషన్ – **A** ప్రకాష్ రెడ్డి టీజీ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ – గిరిధర్ రెడ్డి– టిజీ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ – నిర్మలా జగ్గారెడ్డి శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ – కే నరేందర్ రెడ్డి, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ – వెంకట్రామి రెడ్డి తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్మన్ గా ఎ. రాజశేఖర్ రెడ్డి. తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ సభ్యునిగా పి. ప్రదీప్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిగా సుదర్శన్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయ ఈవోగా వినోద్ రెడ్డి, కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ –స్పెషల్ ఆఫీసర్ – కంచర్ల వెంకట్ రెడ్డి – తెలంగాణ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ – అన్వేష్ రెడ్డి – తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ – జంగా రాఘవరెడ్డి తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ – మనాల మోహన్ రెడ్డి.తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా పోచారం. పోచారం శ్రీనివాస్‌రెడ్డికి – డెయిరీ డెవలప్‌మెంట్ కో– ఆపరేటివ్ చైర్మన్‌గా గుత్తా అమిత్ రెడ్డి

**ఇదేనా ప్రజా పాలనా**

బీసీ ల ఓట్లు కాంగ్రెస్ పార్టీ కి కావాలి కానీ బీసీ వర్గాల వరకు సర్పంచులు, ఎంపీటీసీలు కాకూడదు పదవులు చేపట్టకూడదు ,వద్దు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన బీసీ లు పిచ్చి వారు అని చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం లో ఎన్ని లక్షల ఎకరాల భూమి వుంది ఏ కులపు వారి వద్ద ఎన్ని ఎకరాలు ఉన్నాయి లెక్క బయట పెట్టాలి. తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య ఎంత ఏ కులపు వారు ఎంత మంది ఉన్నారు బయటికి రావాలి. విద్యా సంస్థలు, వైద్య సంస్థలు, ఫార్మా కంపెనీలు ఎన్ని ఉన్నాయి ఎన్ని ఉన్నాయి ఏ కులపు వారి చేతిలో ఎన్ని ఉన్నాయి,ఇందులో పుణ్యానికి తీసుకున్న భూములు ఎన్ని ఎకరాలు ప్రతిదీ లెక్క కావాలి, బయట పెట్టాలి...ఇంత ఆధునిక కాలంలో కూడా సమాజంలో ఉత్పత్తి కులాలైనటువంటి సంపద సృష్టిస్తున్నటువంటి బీసీ కులాల ప్రజలు సంచర జాతులుగా ఉన్నటువంటి ఈ సమాజం కేవలం స్థానిక సంస్థల్లో వారి జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఏళ్ల తరబడి పోరాటం చేస్తుంటే గుప్పెడు ఉన్నటువంటి ఆధిపత్య కులానికి సంబంధించిన సంఘం రెడ్డి జాగృతి పేరుతో బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం అత్యంత దుర్మార్గం దారుణమని చెప్పవచ్చు ఆ వర్గాలకు వెన్నతో పెట్టిన విద్యాని మరొక్కసారి రుజువైంది ఎందుకంటే రిజర్వేషన్లు ఇస్తామని వారే చెప్పడం మరియు వాటిని అడ్డుకోవడం కూడా ఆ వర్గాల వారికి చెందినదని చెప్పవచ్చు అయితే 50% రిజర్వేషన్లు దాటవుద్దన్న సాకుతో బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం ఒక్కసారి ఆలోచించండి ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన నాయకులను వదిలి కేవలం ఒక వర్గానికి చెందిన వారే ముఖ్యమంత్రిగా మంత్రులుగా కార్పొరేషన్ల చైర్మన్గా మొత్తం వ్యవస్థలో ప్రధాన పదవులలో అనుభవిస్తూ అధికారాన్ని చేత పట్టుకొని ఈ రాష్ట్రాన్ని శాసిస్తున్నారు కావున ఇకనైనా బీసీ వర్గాల ప్రజలు ఆలోచించుకొని స్థానిక సంస్థలు కాదు చట్టసభల్లోనే రిజర్వేషన్లు కావాలని పోరాటం చేయడం తప్ప వేరే మార్గం లేదు ఎందుకంటే చిన్న చిన్న పదవులనే వర్గాలను వారి కుర్చీలను కదిలిస్తే తప్ప మనకు మరొక మార్గం లేదు అంతేకాకుండా రిజర్వేషన్లు అడుక్కోవడం మానేసి కొట్లాడి సాధించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి పదవితో పాటు దేశ అభ్యున్నతమైనటు వంటి ప్రధానమంత్రి పదవిని చట్టసభల్లో రిజర్వేషన్లను సాధించడం ద్వారానే సాధ్యమవుతుంది. ఈ కుటుంబ రాజకీయాలలో అర్థం చేసుకొని సబ్బండ వర్గాలు ఏకమై 136 కులాల తెగువను పోరాటపటి మను చాటి చెప్పాల్సిన సమయం ఆసన్నమైనది.



**విశ్లేషణ :**
**కునూరు శ్రీనివాస్ గౌడ్.**
**బీసీ సంక్షేమ సంఘం**

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి అక్టోబర్ 12**

రామన్నపేట మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన 1989–90 సంవత్సరపు10 తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ బ్యాచ్ మొత్తం 50 సంవత్సరాల వయస్సులో అడుగుపెట్టినందున తమ జన్మదినాన్నితేది: 12–10–2025,ఆదివారం నాడు రామన్నపేటలోని వల్లె ప్రతాపరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా 2వ సారి పూర్వ విధ్యారుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. తమ జన్మదినాన్ని ఇలా అందరం ఒకే వేదికపై జరుపుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చిందని ప్రతీ ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయని అందుకే 50 సంవత్సరాల వయస్సులోనూ 2వ సారి మళ్ళీ కలుసుకున్నామని చిన్ననాటి లోకంలోకి పరకాయ ప్రవేశం చేశామని 1989–90 బ్యాచ్ విద్యారులు అన్నారు. మొదట తమకు విద్యనందించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తమ జ్ఞాపకంగా మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహణ వేదికలో తమ మరణించిన గురువు రవీందర్ సార్, సహచర మిత్రులు రాజేశ్వర్, వెంకటయ్య, వేణు, లింగయ్య, ఇతర మిత్రులకు శ్రద్ధాంజలి ఘటించారు. బ్యాచ్ లోని అందరి 50వ జన్మదినం కేక్ ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. తదుపరి తమ తమ జీవితానుభవాలను, పంచుకొన్నారు. అనంతరం తమ బ్యాచ్ చిన్ననాటి మిత్రుడు గోదాసు రమేశ్ ఇంటివద్ద ఉప్పలమ్మ పండుగలో పాల్గొని అమ్మవారి ఆశిస్సులు పొందారు. ఆటపాటలతో ఆనందోత్సాహాలతో బాల్యంలోకి మారి ఉల్లాసంగా గడిపి మళ్ళొక్కసారి కలుసుకుందామంటూ వీడ్కోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,నకిరెకంటి మొగిలయ్య, రామిని రమేశ్, పాల్వంచ హరికిషన్, ఆకారపు నర్సింహ, గోదాసు రమేశ్,ఆనంద్, పొట్లపల్లి శ్రీధర్, బావండ్లపల్లి సత్యం, తిరుగుడు కృష్ణ, ముజీబ్ పాతూరి కృష్ణారావు,తిరుగుడు కృష్ణ,భారీ, బుష్ శ్రీను, జగన్, మొయిూన్, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

**నవంబర్ 7,8న రామన్నపేటలో జరిగే సీఐటీయు జిల్లా**

## మహాసభలను జయప్రదం చేయండి

**సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**





**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :అక్టోబర్ 12**

నవంబర్ 7,8తేదీల్లో రామన్నపేటలో జరిగే సీఐటీయు జిల్లా 7వ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. ఆదివారం గొరిగే సోములు అధ్యక్షతన జరిగిన సీఐటీయు మండల కమిటి సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మాట్లాడుతూ కార్మిక పోరాటల సారధి సీఐటీయు యాదాద్రిభువనగిరి జిల్లా మహాసభలు రామన్నపేట మండల కేంద్రంలో వేదిక కానున్నాయని మహాసభసకు అన్నివర్గాల కార్మిక లోకం హాజరై జయప్రదం చేయాలని అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని నూతన ఆర్థిక విధానాలతో అనునిత్యం శ్రమను దోచుకుంటు దోపిడీకి గూటిచేస్తున్నాయా న్నారు. శ్రమకు తగిన ప్రతిఫలం దక్కాలని కార్మికులను ఐక్యం చేస్తూ సీఐటీయు ఆధ్వర్యంలో జరిగే కార్మిక పోరాటలకు అన్ని వర్గాల కార్మికులు కలిసిరావాలని పిలుపునిచ్చారు. నాలుగు నూతన లేబర్ కొడ్లను రద్దు చేసి కార్మికుల సంక్షేమం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, బందెల బిక్షం, గ్రామపంచాయతి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నకిరేకంటి రాము,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి వంగాల మారయ్య, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు బేక్కం జయమ్మ, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ నాయకులు వడ్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు ఎక్స్ గ్రేషియా వెంటనే ఇవ్వాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి - కేజీ కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగౌని,జిల్లా అధ్యక్షులు యమగాని**
**- కేజీ కేఎస్ 5వ, మండల మహాసభకు ముఖ్యఅతిథిగా చిలువేరు సమ్మయ్య గౌడ్**
**- గీత కార్మికులకు మోటార్ సైకిల్,సేఫ్టీ మోకులను వెంటనే అందజేయాలి సమ్మయ్య గౌడ్ చిలువేరు**



**తొవ్వ, కేసముద్రం, అక్టోబర్ 12:** ప్రభుత్వం కల్లుగీత కార్మికులకుఇచ్చిన మాటను నిల బెట్టుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న గౌని వెంకన్న,సమ్మయ్య గౌడ్‌లు అన్నారు. మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కేజీ కేఎస్ 5వ,మండల మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన మాటను నిల బెట్టుకోవాలని, గీత కార్మికులకు రావలసిన ఎక్స్ గ్రేషియా 20 లక్షలు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియా నిధులను వెంటనే అందేలా చూడాలని,గీత కార్మికులకు మోటార్ సైకిల్ లను,సేఫ్టీ మోకులను వెంటనే అందజేయాలని అన్నారు.కల్లుగీత కార్మిక సంఘం మొదటి నుండి కార్మిక సంఘం చేసిన పోరాటాలను ప్రతి ఒక్క గౌడ బిడ్డ గుర్తుపెట్టుకుని ఏమాత్రం తగ్గకుండా అదే స్ఫూర్తిని తర్వాత తరానికి అందించాలని, రాష్ట్రవ్యాప్తంగా లక్షలలో ఉన్న గౌడ బిడ్డలు వారి యొక్క సత్తా చాటుకునే రోజులు వచ్చాయని ప్రతి ఒక బిడ్డ కలిసికట్టుగా కల్లుగీత కార్మిక సంఘం ఐక్యతను ప్రభుత్వానికి చాటి చెప్పేలా చూడాలని ఉన్నారు. కేజీకేఎస్ కు రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉన్నప్పటికీ దానిని బలోపేతం చేయడానికి నా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ముందుంటానని, ప్రతి గౌడ కుటుంబానికి ఒక కొడుకులా ముందుండిఅన్ని విధాలుగా అండగా నిలబడి కాపాడుకుంటానని అన్నారు.సమావేశం అనంతరం కేసముద్రం మండల కేజీ కేఎస్ నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులు గా బబ్బురి ఉప్పలయ్య,ఉపాధ్యక్షులు మేడి వెంకటేశ్వర్లు,వంగ సంపత్,కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి జోగు రవీందర్, సభ్యులుగా కదిర సోమయ్య,బుర్ర వెంకన్న,రాంపల్లి వెంకన్న,చిర్లగోని సాయిలు,గడ్డం ప్రభాకర్,గోపగాని వీరన్న,బొమ్మగాని ఎల్లయ్య,సోషల్ మీడియా కన్వీనర్ ముంజాలకుమారస్వామి,కోకన్వీనర్ మేంచు వంశీ లను ప్రకటించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**తొవ్వ, కేసముద్రం, అక్టోబర్ 12:**



పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసు కుంది. కేసముద్రం ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన కథనం ప్రకారం బుకియారం తండాకు చెందిన భానోత్ వెంకన్న (37) రోజు వారి రీత్యా వ్యవసాయం చేస్తాడని అతనికి ఒక కుమారుడు కుమార్తె ఉన్నారని, అతను గత కొన్ని సంవత్సరా లుగా మద్యానికి బానిసై ప్రతిరోజు మద్యం సేవిస్తూ ఉండేటువంటి తరుణంలో ఆర్థికంగా ఇబ్బందులపాలై అప్పుల బాధను భరించలేక ఆదివారం తన వ్యవసాయ భూమి వద్ద గడ్డి మందు తాగాడని అతనినీ వెంటనే మహబూబాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందాడని తెలిపారు. మృతుడి తండ్రి తేజ్యా ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# "భూమి పేదలదే"కార్మికుడే రాజు" అనే నినాదాలను ప్రాక్టికల్‌గా చూపించిన నాయకుడు భగవాన్ దాస్ : ఎమ్మెల్యే నాయిని

**22 వ వర్ధంతి సందర్భంగా భగవాన్ దాస్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే,మేయర్,కూడా చైర్మన్ ..**



**తొవ్వ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం.అక్టోబర్ 12:**
"భూమి పేదలదే"కార్మికుడే రాజు" అనే నినాదాలను ప్రాక్టికల్ గా చూపించిన నాయకుడు భగవాన్ దాస్ అని వరంగల్ పశ్చిమా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు . బి.ఆర్. భగవాన్ దాస్ 22 వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని అశోక జంక్షన్ వద్ద ఉన్న బి.ఆర్ భగవాన్ దాస్ విగ్రహానికి నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ,కూడా చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు.కలిసి పాల్గొన్నారు.

అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ భగవాన్ దాస్ స్వతహాగా ప్రజల సమస్యల పట్ల గాఢమైన చైతన్యం కలిగిన నాయకులన్నారు. ఆయన జీవితమే ఒక పోరాటమని వరంగల్ లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం, ప్రజలకు తాగు సాగునీటిని అందించే దిశగా ఎస్సారెస్పీ కాలువ కోసం ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. ఆయన ఉద్యమ జీవితం ఒక ప్రజాస్వామ్యపరమైన ఆశయం కోసం సాగిన నడక.%ూ×జ%, బ్యాంకింగ్ రంగాల కార్మికులకు మద్దతుగా ఆయన పోరాటాలు చేసిన విధానం అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు.భగవాన్ దాస్ గారు ట్రేడ్ యూనియన్ ఉద్యమాల్లో తలమానికంగా నిలిచారని,కార్మికుల కనీస వేతనాలు, భద్రతా నిబంధనలు, సేవా హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు అనేక కార్మికుల జీవన ప్రమాణాలను మార్చాయని తెలిపారు.

ఆయన కుమారుడు బి.ఆర్. లెనిన్ కూడా పితామహుని మార్గంలో కొనసాగుతున్నారు.వామపక్ష ఆలోచనలతో జర్నలిజంలో, ప్రజాసేవలో చురుకుగా ఉన్నారన్నారు.భగవాన్ దాస్ గారి జీవితమే ఓ పాఠశాల. ఆయన చూపిన మార్గం ఇప్పటికీ ప్రజల సమస్యలపై ఎలా స్పందించాలో తెలియజేస్తోందిఅని అన్నారు.ఆయన సేవలను గుర్తించుకోవడం మాత్రమే కాదు, ఆ సేవల దిశగా మనం ముందుకు సాగడమే నిజమైన నివాళి అని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని నాయిని అన్నారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్**

**తొవ్వ, కేసముద్రం, అక్టోబర్12:**
హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిఐటియు ప్రజాసంఘాల కార్యాలయంలో హమాలీ కార్మికుల మండల కమిటీ అధ్యక్షులు కేశబోయిన సంపత్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గత ప్రభుత్వాలు హమాలీ కార్మికుల సమస్యలను విస్మరించాయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రెండు సంవత్సరాలు గడుస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు వయసు పైబడిన అమాలీ కార్మికులకు రూ .6పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం హమాలీ కార్మికుల మండల కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కేశబోయిన సంపత్, కార్యదర్శిగా జల్లే జయరాజ్, ఉపాధ్యక్షులు కందిపాట




విజేందర్, కోశాధికారి కొండ శ్రీను, సహాయ కార్యదర్శులుగా కాలేపాక వంశీ, మాతంగి రాజు, కార్యవర్గ సభ్యులుగా పయ్యావుల కొమరయ్య, తండ వీరన్న,బూర యాకయ్య, ఐలయ్య, వీరన్న ,భాస్కర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిసెల వెంకన్న, సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్, సోమారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న

# ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి

**తొవ్వ : 12 అక్టోబర్,ఎల్బీనగర్ ప్రతినిధి**
మన్సూరాబాద్ డివిజన్ లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయడం జరిగింది. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పోలియో రహిత సమాజం నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత. మీ చుట్టుపక్కల బంధువులు, మిత్రులు అందరికీ ఈ కార్యక్రమం గురించి తెలియజేసి, పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,ఆనంతుల రాజిరెడ్డి,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,జగదీష్ యాదవ్,రుద్ర యాదగిరి నేత,విజయ్ భాస్కర్ రెడ్డి గార్లు,డాక్టర్లు, సిబ్బంది,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల పట్ల గొప్ప మనస్సు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**గత ప్రభుత్వములో కంటే మెరుగ్గా వెంగన్న ముఖ్య మంత్రి సహాయ నిధి డబ్బులు మంజూరు**

**- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు అందించిన రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**




**తొవ్వ,ములుగు,అక్టోబర్ 12:**
పేదల పట్ల గొప్ప మనస్సు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని గత ప్రభుత్వములో కంటే మెరుగ్గా వేగంగా ముఖ్య మంత్రి సహాయ నిధి డబ్బులు మంజూరు అవుతున్నాయని ములుగు క్యాంప్ కార్యాలయంలో ఆదివారం 48 మంది లబ్ధిదారులకు 63 లక్షల విలువ గల చెక్కులను ములుగు నియోజక వర్గం లోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వములో ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొంది ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే ఏడాదిన్నర పట్టేది లక్ష ఖర్చు అవుతే కనీసం 20 వేలు కూడా వచ్చేవి కాదు కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన నాటి నుంచి ఇప్పటివరకు ప్రతి పేదవాడికి చేయూతను అందించాలనే లక్ష్యం తో మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు లక్ష రూపాయలు ఖర్చు అవుతే 40 వేలు తగ్గకుండా వేను వెంటనే నిధులు మంజూరు చేస్తూ పేదల పక్షాన వాళ్లకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది అని మంత్రి సీతక్క గారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# లైబ్రేరియన్ కట్ట నాగయ్యకు ఘన నివాళి



**యాదాద్రి జిల్లా: వలిగొండ :తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 12**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన అసిస్టెంట్ లైబ్రేరియన్ కట్ట నాగయ్య దశదినకర్మ కార్యక్రమం నాగారం గ్రామంలోని ఆర్ బి ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించారు. నల్లగొండ జిల్లా కేంద్ర గ్రంథాలయము లో అసిస్టెంట్ లైబ్రరీగా పనిచేస్తున్న కట్ట నాగయ్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రంథాలయాల నుండి విచ్చేసిన అధికారులు, స్నేహితులు, బంధువులు పలువురు మాట్లాడుతూ చిలుకూరు,వలిగొండ నల్గొండ జిల్లా కేంద్ర గ్రంథాలయములో విధులు నిర్వహిస్తూ అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టే గ్రంథాలయాలను అధినీకరించారని అన్నారు. దాతలను ప్రోత్సహించి వార్తాపత్రికలు ,మ్యాగ్జిన్స్, పోటీ పరీక్షలకు అవసరమయ్యే మెటీరియల్ ని తెప్పించారని తెలిపారు. నిరుద్యోగుల కొరకు అవగాహన సదస్సు నిర్వహించి పాఠకులకు స్ఫూర్తినిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గండి సీతారాం కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ

**తొవ్వ,గార్ల అక్టోబర్ 12**



టియుడబ్ల్యూజె (ఐజేయు) ఎలక్ట్రానిక్ మీడియా విభాగం మహబూబాబాద్ జిల్లా కోశాధికారి గండి సీతారాం గౌడ్ తల్లి గండి సుభద్రమ్మ ఇటీవలకా లంలో అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం ఆమె దశదిన కార్యక్ర మంలో టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాంనారాయణ పాల్గొని సుభద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, గార్ల మండల నాయకులు ఎడ్ల రాజశేఖర్, కురవి మండల అధ్యక్షులు గుంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తున్న సియం రేవంత్ రెడ్డినీ విమర్శించడం మూర్ఖత్వం

**పెద్దినేని వెంకటేశ్వరావు**

**బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 12**



బయ్యారం మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వరావు ఆదివారం మీడియాతో మాట్లాడుతు కామారెడ్డి లో జరిగి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా సియం రేవంత్ రెడ్డి చొరవతో ప్రజా ప్రభుత్వంలో కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో వాటా కల్పించి జీవో జారీ చేస్తే,హైకోర్టు రెండు వారాల గడవుతో స్టే ఇస్తే బిఆర్ఎస్,బిజెపి పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించడం పట్ల పెద్దినేని వెంకటేశ్వరావు అసహనం వ్యక్తం చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్, పన్నెండు ఏండ్లు కేంద్రంలో అధికారంలో బిజెపి పార్టీలు బీసీల రిజర్వేషన్ల కోసం ఏమి చేశారో చెప్పాలన్నారు.ఈ రెండు పార్టీ లు బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకం అని కుండబద్దలు కొట్టినట్లు అర్థం అవుతుందన్నారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేసి స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్ళాలని నిర్ణయం తీసుకోవడం బిసి ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని వెంకటేశ్వరరావు అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 12**
బయ్యారం మండలంలోని గంధంపల్లి వెనిగళ్ళ జగ్గయ్య ఫంక్షన్ హాల్ నందు నమలపాడు గ్రామ పంచాయతీ రాయకుంట గ్రామానికి చెందిన చిన్నబోయిన సౌజన్య,విజయ్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు బొమ్మకంటి రాంబాబు,సురబాక వెంకన్న, ధారా రఘుపతి, భూక్య బాలకృష్ణ, బోడా సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# క్రెడాయి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని




**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 12:**
వరంగల్, అక్టోబర్ 12: హనుమకొండ నగరంలోని పబ్లిక్ గార్డెన్స్ నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో క్రెడాయి వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికిపైగా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ప్రజాప్రతినిధులు క్రెడాయి వ్యవస్థాపకులకు అభినందనలు తెలిపారు. నిర్మాణ రంగంలో విశేష సేవలంది స్తున్న క్రెడాయి సంస్థ సామాజిక బాధ్యతను కూడా అలవరుచుకుంటూ రక్తదాన వంటి కార్యక్రమాలు చేపట్టడాన్ని ఎమ్మెల్యే నాయిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ఒక గొప్ప పుణ్యకార్యం. ఇలాంటి కార్యక్రమాలకు యువత పెద్ద ఎత్తున ముందుకు రావడం ఆనందకరం. క్రెడాయి సంస్థ నిర్మాణ రంగంతో పాటు సామాజిక సేవలోనూ ముందుకు రావడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు శ్రీనివాస్ రావు,క్రెడా యి వరంగల్ అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శాఖమూరి అమర్ మరియు క్రెడాయి చైర్మన్ – తిరుపతి రెడ్డి,ప్రెసిడెంట్ ఎలెక్ట్ – శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులు – రవీందర్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, రాజేందర్ రెడ్డిబీ జాయింట్ సెక్రటరీలు – కొండా రెడ్డి, నాగరాజు, వెంకట మల్లా రెడ్డిబీ కోశాధికారి – వరుణ్ అగర్వాల్బీ సభ్యులు – రిషిన్ రెడ్డి, మనోహర్, సి. సందీప్, మరియు బాబు రావు సభ్యులతో పాటు, నగర ప్రముఖులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పల్స్ పోలియో మనందరి సామాజిక ఆరోగ్య బాధ్యత

**ప్రతి ఒక్కరు పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి..**

**జీఎంఎచ్ హనుమకొండలో పల్స్ పోలియో ప్రారంభించిన ఎమ్మెల్యే,మేయర్,కలెక్టర్,కమిషనర్..**



**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 12:**
పోలియో భారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,%ఖఖణూ% చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహా శబరీష్,మునిసిపల్ కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0–5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి.పల్స్ పోలియో కార్యక్రమం అనేది మన దేశ ఆరోగ్య రంగంలో ఒక ఎంతో ముఖ్యమైన కార్యక్రమం. భారతదేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాయి.ఈ కార్యక్రమం ద్వారా మనం చిన్నారులకు జీవితాంతం ఆరోగ్యాన్ని అందించగలుగుతాం. ప్రతి ఒక్క తల్లిదండ్రుడు, తాతామామలు, సంరక్షకులు తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే – ఈ రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించాలి.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఒక్కో కుటుంబం, ఒక్కో చిన్నారి కూడా ఈ కార్యక్రమం నుండి మిగలకుండా ఉండాలి.మన పిల్లల పట్ల ఇది మన బాధ్యత మాత్రమే కాదు – ఒక సామాజిక బాధ్యత కూడా.ప్రభుత్వం మరియు ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమాన్ని ఎంతో విస్తృతంగా చేపడుతోంది. ప్రభుత్వ హాస్పిటల్స్, అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్స్, బస్ స్టేషన్లు, కాలనీలు ఇలా ప్రతి చోట కూడా పోలియో బూత్‌లు ఏర్పాటు చేశారు.పోలియోని పూర్తిగా నిర్మూలించాలంటే – మనం అందరం కలిసి పనిచేయాలి.అనంతరం హాస్పిటల్ లో మెటర్నటి వార్డును సందర్శించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు శ్రీనివాస్ రావు, అప్పయ్య, సూపరెండెంట్ విజయ లక్ష్మి తదితరులు ఉన్నారు.

# ప్రతికూల పవనాల్లో భారత్ అమెరికా మైత్రి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొగడ్తల విషయంలో చాలా పొదుపరి. ఒక వ్యక్తిని ఒకసారి మాత్రమే కాకుండా రెండుసార్లు, అందునా నాలుగు రోజుల వ్యవధిలో ఘనంగా ప్రశంసించడం అసాధారణమైన విషయమే. ఈ అరుదైన వైఖరిని ఆయన ఇటీవల చూపారు. మోదీ మెచ్చుకోలుకు అర్హుడైన పెద్ద మనిషి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ జె. ట్రంప్. ‘ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధాన్ని ముగింపునకు తీసుకురావడానికి’ ట్రంప్ ఇరవైసూత్రాల ‘శాంతి ప్రణాళిక’ను ప్రతిపాదించిన సందర్భంగా ఆయనను మోదీ ఒకటికి రెండుమార్లు మెచ్చుకున్నారు, అభినందించారు. ట్రంప్ ప్రతిపాదించిన ‘శాంతి ప్రణాళిక’ గురించి సెప్టెంబర్ 30, 2025న మోదీ ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు: ‘గాజా ఘర్షణను సమాప్తి చేసేందుకు దోహదం చేసే సమగ్ర ప్రణాళిక అది. పాలస్తీనియన్, ఇజ్రాయెలీ ప్రజలకే కాకుండా సమస్త పశ్చిమాసియా ప్రాంతానికి సుదీర్ఘ, సుస్థిర శాంతి, భద్రత, అభివృద్ధిని సమకూర్చే ఆచరణీయ మార్గమది’. మోదీ మరో అసాధారణ చర్య కూడా తీసుకున్నారు. తన ప్రకటనను ఎనిమిది భాషల– అరబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్‌తో పాటు హిబ్రూ, హిందీ– లో జారీ చేశారు. అక్టోబర్ 4న మోదీ ఇలా ప్రకటించారు: ‘గాజాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు నిర్ణయాత్మక పురోగతి సాధించాయి. హర్షామోదాలతో ఆయన నాయకత్వాన్ని స్వాగతిస్తున్నాం’. నేనీ వ్యాసాన్ని రాస్తున్న సమయంలో ట్రంప్ శాంతి ప్రణాళిక మొదటి దశను అమలుపరిచేందుకు హమాస్, ఇజ్రాయెల్ అంగీకరించాయి. హమాస్ తన చెరలో ఉన్న ఇజ్రాయెలీ బందీలను విడుదల చేస్తుంది, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ పాటిస్తుంది. అయితే ఇవి ఎప్పటి నుంచి అమలవుతాయన్న విషయం తెలియదు, బహుశా, త్వరలోనే కావచ్చు. ఎట్టకేలకు శాంతి వీచికలు వీస్తున్నందుకు గాజాలోనూ, ఇజ్రాయెల్లోను ప్రజలు వీధుల్లోకి వచ్చి పండుగ చేసుకొంటున్నారు. హమాస్ ఇప్పటికీ ఆ శాంతి ప్రణాళికలోని అనేక అంశాలను అంగీకరించలేదు. ముఖ్యంగా గాజాపై తన నియంత్రణ అధికారాలను ఒక బాహ్య అధికార సంస్థకు అప్పగించేందుకు హమాస్ సుముఖత చూపడం లేదు.

జనవరి 20, 2025న అమెరికా అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిననాటి నుంచీ ట్రంప్ మహాశయుడు భారత్‌ను అగౌరవపరుస్తున్నారు, అవమానిస్తున్నారు. భారత్ ప్రయోజనాలను దెబ్బతీసే, భారతీయుల శ్రేయస్సుకు హానికలిగించే నిర్ణయాలే తీసుకుంటున్నారు. అయినప్పటికీ ట్రంప్‌ను ఘనంగా పొగిడేందుకు, ఆయనను ప్రసన్నుడిని చేసుకునేందుకు ప్రధాని మోదీ ఎందుకు అంతగా ఆరాటపడుతున్నారు? ట్రంప్ మొదటి పర్యాయం అధ్యక్షుడుగా ఉన్న కాలం (2017–21)లో భారత్ (ఇంకా కొన్ని ఇతర దేశాల)పై భారీ సుంకాలు విధించారు. ఉక్కుపై 25 శాతం, అల్యూమినియంపై 10 శాతం సుంకాలు విధించారు. భారత్‌కు జీఎస్‌పీ ప్రయోజనాలను రద్దు చేశారు. భారతీయులు వినియోగించుకుంటున్న వివిధ రకాల వీసాలు, ముఖ్యంగా హెచ్–1బిని నిలిపివేశారు. అయినప్పటికీ సెప్టెంబర్ 22, 2019న టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో ట్రంప్‌కు మద్దతుగా ‘అబ్కీ బార్, ట్రంప్ సర్కార్’ అనే ఒక అప్రతిష్టాకర ప్రకటనను మోదీ చేశారు. ఈ ఏడాది జనవరిలో రెండో పర్యాయం అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన ట్రంప్ దరిమిలా గత తొమ్మిది నెలల్లో భారత్ (బ్రెజిల్ పైన కూడా)పై పెద్ద ఎత్తున సుంకాలు విధించారు. తద్వారా అమెరికాకు భారత్ నుంచి ఉక్కు, అల్యూమినియం, జౌళి ఉత్పత్తులు, ముత్యాలు, బంగారు ఆభరణాలు, సముద్ర ఆహారోత్పత్తులు, ఔషధాలు, పాదరక్షలు, ఫర్నీచర్, కార్లు, ఆట వస్తువులు మొదలైన వాటి ఎగుమతులను దాదాపుగా నిలిపివేశారు. రష్యా నుంచి పెట్రోలియం ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని కొనసాగించేందుకు రష్యాకు భారత్ నిధులు సమకూరుస్తోందని ట్రంప్ ఆరోపించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నదనే ఆక్షేపణతో భారత్‌పై మరో 25 శాతం అదనపు సుంకాలు విధించారు. ఆయన సన్నిహితుడు సెనేటర్ లిండ్సే గ్రాహమ్ అయితే భారత్‌ను తీవ్ర కష్టనష్టాలకు గురి చేస్తామని హెచ్చరించారు. ‘రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తే మీ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తా’మని కూడా ఆయన తీవ్రంగా అన్నారు. భారత్‌ను ‘టారిఫ్ కింగ్’ అని ట్రంప్ దుయ్యబట్టారు. ఆయన వాణిజ్య సలహాదారు పీటర్ నవార్రో అయితే మరింత ఘోరంగా మాట్లాడారు. భారత్–రష్యా సంబంధాలను తీవ్రంగా విమర్శిస్తూ ఆ రెండు దేశాలూ ‘మృత ఆర్థిక వ్యవస్థలు’ అని ట్రంప్ వెటకారం చేశారు. హెచ్ 1–బి వీసాలకు దరఖాస్తు చేసేవారు లక్ష డాలర్ల ఫీజు చెల్లించాలని ఉత్తర్వు జారీ చేసారు. విద్యార్థి, కుటుంబ సభ్యుల వీసాల నియమ నిబంధనలను మరింత కఠినతరం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి%–%మే నెలల మధ్య 1000 మందికి పైగా భారతీయులను ‘చట్టవిరుద్ధ వలసకారులు’ అనే ఆరోపణతో అరెస్ట్ చేసి వారి చేతులకు సంకెళ్లు, కాళ్లకు గొలుసులు కట్టి సైనిక విమానంలో భారత్‌కు తరలించారు. పహల్గాం ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ ప్రమేయమున్నదని తెలిసి కూడా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆ దేశానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. అమెరికా మద్దతుతో పాకిస్థాన్ ఐఎమ్ఎఫ్ నుంచి 100 కోట్ల డాలర్లు, ఏడీబీ నుంచి 80 కోట్ల డాలర్లు, ప్రపంచ బ్యాంక్ నుంచి 400 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయాన్ని పొందింది. పాక్‌కు ఈ ఆర్థిక వితరణను భారత్ వ్యతిరేకించినప్పటికీ అమెరికా పట్టించుకోలేదు. పహల్గాం తరువాత భారత్–పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం ముగిసేందుకు తాను మధ్యవర్తిత్వం చేశానని ట్రంప్ ప్రకటించారు. ఇందులో ఆవగింజంత సత్యం కూడా లేదని భారత్ ఎంతగా ఖండించినప్పటికీ ట్రంప్ ఆ వాదనను పదే పదే పునరుద్ఘాటిస్తున్నారు. మున్నెన్నడూ లేని రీతిలో అమెరికా అధ్యక్షుడు తన అధికార నివాసం శ్వేతసౌధంలో పాకిస్థాన్ సైనిక దళాల ప్రధానాధికారికి గత జూన్ 18న విందు ఇచ్చారు. ఇది భారత్‌ను అవమానించడం కాదా? ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వాధినేత ఒక సైనికాధికారికి ఆతిథ్యమివ్వడమేమిటి? సెప్టెంబర్ 25న పాకిస్థాన్ ప్రధానమంత్రి, సైనిక దళాల ప్రధానాధికారితో కలిసి విలేఖర్ల సమావేశంలో పాల్గొన్నారు.ఆ సందర్భంగా పాక్ ‘మహానాయకులు’ ఇరువురూ అమెరికాకు అత్యాధునిక పరిశ్రమలకు అవసరమైన రేర్ ఎర్త్ మినరల్స్‌ను సరఫరా చేసేందుకు పాకిస్థాన్ సుముఖంగా ఉందని ప్రకటించారు.

# నూతన ATOని కలిసిన తపస్ బృందం



**తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 12**
ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ –1 ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగంకు సెలెక్ట్ అయి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని **STO** కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన నూతన **ATO** జయకృష్ణ సార్ గారిని తపస్ రంగారెడ్డి జిల్లా వీరపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో నిన్న సాయంకాలం కలిసి శుభాకాంక్షలు తెలియజేసి తపస్ డైరీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ వీరపట్నం మండల ప్రధాన కార్యదర్శి రాపోల్ ప్రవీణ్ కుమార్, మండల కోశాధికారి రాము సార్, తపస్ మండల బాధ్యులు రామ్మోహన్ సార్, సంజీవరాణి మేడం మరియు కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మకుటంగా ఆయిల్ పామ్ పామ్ ప్రాసెసింగ్



**తొవ్వ,హనంకొండ ,అక్టోబర్ 12:**
భద్రాద్రి కొత్త గూడెం జిల్లా లోని అప్పారావు పేట ఆయిల్ పామ్ కర్మాగారం ను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారు సందర్శించి కేక్ కట్ చేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రము లో ఆయిల్ పామ్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లికించదగ్గ రోజు అని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు,తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు.మూడు లక్షల టన్నుల ఆయిల్ పామ్ గెలలను ఆయిల్ ఇయర్( నవంబర్ నుండి అక్టోబర్ వరకు)పూర్తి కాక మునుపే ప్రాసెస్ చేసి లక్ష్యాన్ని ఛేదించి సరికొత్త రికార్డును సాధించిన రోజుసందర్భంగా ఈ లక్ష్య సాధనలో కృషి చేసిన సిబ్బంది కి మంత్రి అభినందనలుతెలియజేసారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు ఈ రికార్డ్ దక్కుతుందని,సరైన నిర్ణయాలతో ఆయిల్ ఫెడ్ ని ప్రగతి పథంలో నడిపిస్తూ రైతును రాజును చేసేందుకు అహర్నిశలు కష్టపడుతున్న మంత్రి వర్యులు తుమ్మల చైర్మన్ శ్రీ జంగా రాఘవ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జారే ఆదినారాయణ కలెక్టర్ శ్రీ ప్రశాంత్ కుమార్, డాక్టర్ అడపా కిరణ్ కుమార్,సుధాకర్ రెడ్డి మేనేజర్(ఫ్యాక్టరీస్) శ్రీకాంత్ ఇతర ఆయిల్ ఫెడ్ అధికారులు,పెద్ద సంఖ్య లో ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు

## ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

**తొవ్వ ,ఇబ్రహీంపట్నం ,అక్టోబర్ 12:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో పల్స్ పోలియో చుక్కలు వేయించండి అంగవైకల్యాలు దూరం చేయండి ఆరోగ్యశాఖ ఆదేశాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహాలు పోలియో రాకుండా నిర్మూలించడమే పోలియో చుక్కల ఉద్దేశంఅని ఆరుట్ల గ్రామ పంచాయతీ నందు గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఈ యొక్క పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది ఇప్పుడు పుట్టిన బిడ్డైనా ఐదు 5సంవత్సరాల లోపు ఎవరైనా ఈ యొక్క పోలియో చుక్కలువేసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులుమనవి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఆరోగ్యశాఖ అధికారులు ప్రజా గళం భూపాల్ పాల్గొన్నారు



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146